కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- **మంత్రి డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్**

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 17 : మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, నాకు మరో అవకాశం ఇవ్వండి.. ఆశీర్వాదించి అసెంబ్లీకి పంపిండి.. మీకు ఎల్లావేళలా అందుబాటులో ఉండి మహబూబ్‌నగర్ అభివృద్ధికి కృషి చేస్తానాని రాష్ట్ర మంత్రి డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జామా మసీదు వద్ద నమాజ్ అనంతరం మైనార్టీలకు చేసిన అభివృద్ధిని వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సెక్యూలర్ పార్టీ అన్నారు. రూ.120 కోట్లతో మైనార్టీ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లా కేంద్రంలో 6 మైనార్టీ గురుకులాలు, 6 కళాశాలలు ఏర్పాటు చేశామని భవిష్యత్తు డిగ్రీ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని టీడీగుట్ట ఖలీల్‌చౌక్‌లోని హజ్రత్ ఖాజా ఇబ్రహీం షా ఖాద్రి దర్గాలో మంత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు కరాటే కుంగ్‌ఫూ మద్దతు తెలిపారు. బాలుర కళాశాల మైదానం సమీపంలో శుక్రవారం సంఘం అధ్యక్షుడు ప్రభాకర్‌జీ, మాస్టర్లు కనకంయాదవ్, భానుప్రతాప్ మద్దతు తెలిపారు. పట్టణాభివృద్ధే కాకుండ మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి ఎంతో కృషి చేశారని అందుకే బీఆర్ఎస్ పార్టీకి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతుగా నిలుస్తామని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ క్రీడాభివృద్ధి మరింత కృషి చేస్తామని తెలిపారు. మద్దతు తెలుపుతున్నందుకు కరాటే కుంగ్‌ఫూ ప్రతినిధులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్‌రహెమాన్, జామియా మజీద్ కమిటీ అధ్యక్షుడు అహ్మద్‌అలీసనా, మాజీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మోసీన్‌ఖాన్, పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షుడు మోసీన్, నాయకులు అబ్దుల్‌రహీం, సయ్యద్‌సుల్తాన్, వాజిద్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, బీఆర్ఎస్‌కే జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, జనార్దన్, రామ్మోహన్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ముస్లింలకు వివరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

గులాబీ గూటికి భారీ చేరికలు

మహ్మదాబాద్, నవంబర్ 17 : బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతున్నది. మహ్మదాబాద్, నంచర్ల గ్రామాల నుంచి 50 మంది కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో పని చేస్తే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పార్టీలో చేరిన వారు అన్నారు. పార్టీలో ఉంటూ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. మహ్మదాబాద్ నుంచి 25మంది, నంచర్ల నుంచి 25 మంది యువకులు విద్యావేత్తలు గులాబీ కండవాలు కప్పుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
నాగర్‌కర్నూల్ రోడ్డు బాదేపల్లి శాఖ, మహబూబ్‌నగర్ జిల్లా.

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, నాగర్‌కర్నూల్ రోడ్డు, బాదేపల్లి శాఖ, మహబూబ్‌నగర్ జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ తెలిపిన రుణగ్రహీత: 1. శ్రీమతి రజియా బేగం భర్త ఎండి. యాకూబ్ మరియు 2) శ్రీ ఎండి. యాకూబ్ తండ్రి ఎండి. కరీంబేగ్ ఇరువురి నివాసం: ఇంటి నం. 12-270, కరూర్ వైశ్యా బ్యాంక్ వెనుక, బాదేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ (జిల్లా)-509301, అకౌంట్ నం. 73194347041 వారికి 14-09-2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **14-09-2023** నాటికి రూ. **2,11,103/- (రెండు లక్షల పదకొండు వేల నూట మూడు రూపాయలు మాత్రమే)** + దానిపై వడ్డీ & ఖర్చులను తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు. సదరు నోటీసు ఎక్నాలెడ్జ్‌మెంట్ రుణగ్రహీత ద్వారా ఇందుమూలంగా నిర్ధారించబడింది.

రుణగ్రహీత/హామీదారు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **14-11-2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు రూ. **2,11,103/-+15-09-2023** నుండి దానిపై తదుపరి వడ్డీ+ఖర్చులు కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, నాగర్‌కర్నూల్ రోడ్డు, బాదేపల్లి శాఖ, మహబూబ్‌నగర్ జిల్లా** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరణ

సేల్ డీడ్ నం. **4067/2017**, తేది: 02-06-2017 మరియు సప్లిమెంటరీ డీడ్ నం. **5373/2017** తేది: 12-07-2017 ప్రకారం శ్రీమతి రజియా బేగం భర్త ఎండి. యాకూబ్ పేరున నమోదైన ఇల్లు మరియు మహబూబ్‌నగర్ (జిల్లా), జడ్చర్ల, బాదేపల్లి, బ్లాక్ నం. 12 వద్ద గల 41.75 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, 58.88 చదరపు గజాల విస్తీర్ణం, ఇంటి నం.12-270 మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** రామచంద్రయ్య యొక్క ఇంటి నం. 12-269, **పడమర:** ఇంటి నం. 12-165 (పాత) 12-271 (కొత్త) యొక్క మిగిలిన భాగం, **ఉత్తరం:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** రోడ్డు.

తేది:14-11-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: మహబూబ్‌నగర్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం

మహబూబ్‌నగర్ : ప్రచారంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు

మహబూబ్‌నగర్‌టౌన్ : 27వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

- **మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద**

మహబూబ్‌నగర్, నవంబర్ 17 : మన సమస్యలు మన అభివృద్ధి మన అవేదన పట్టని వారు వచ్చి ఎవో మయమాటలు చెప్పితే వినకూడదని, మనల్ని మనం గెలిపించుకుంటూ బీఆర్ఎస్‌కు ఓటు వేసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించుకుందాని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దివిటిపల్లి, దివిటిపల్లి డబుల్‌బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులతో నేరుగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము మీ అందరికీ కొత్తగా చెప్పేది ఏమి లేదని, మీ అందరికీ ఓ గూడు, ఓ మంచి వాతావరణంతోపాటు మీకు ఏ ఆపద వచ్చిన మీ ఇంటి తలుపుతట్టే మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. చెప్పుడు మాటలను నమ్మకూడదని, మన అందరి గుర్తు కారు గుర్తు అనే విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. గతంలో కంటే అత్యధికంగా మెజార్టీతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కుతూరు శ్రీహిత, శ్రీకాంత్ గౌడ్ సతీమణి రాధిక, బీఆర్ఎస్ నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

వార్డుల్లో జోరుగా ఎన్నికల ప్రచారం

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 17 : జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఆయా వార్డుల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. శుక్రవారం 27వ వార్డు కౌన్సిలర్ సంధ్యశ్రీనివాస్‌రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం చేట్టారు. గత 9 ఏళ్లుగా బీఆర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మహబూబ్‌నగర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, మరో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, నవంబర్ 17 : బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఊర్కొండ, ఊర్కొండపేట, జకానాలపల్లి, ఇప్పపహాడ్, ముచ్చర్ల పల్లి, రేవల్లి, గుడిగానిపల్లి గ్రామాల్లో శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ, కరాటే అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, నాయకులు జంగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాజయ్య, నాగోజీ, రాజశేఖర్ రెడ్డి, కదిరె శేఖర్‌యాదవ్, దుబ్బరవి, మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్, ధర్మేందర్ రెడ్డి, మల్లేశ్ గౌడ్, కొండ గిరి, ఎండీ అక్బర్, చంద్రకాంత్, పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

పాలమూరు, నవంబర్ 17 : స్థానిక ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్య కమిషనరేట్ వీ. కరుణ ఆదేశానుసారం ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు చదివే పిల్లలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో రవీందర్ మాట్లాడుతూ ఎంవీఎస్ కళాశాలలో విద్యార్థులు కళాశాలో పరిశుభ్రత పాటించడంతో కళాశాల శుభ్రంగా ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుతూ సామాజిక సేవలో పాల్గొని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్రతి శనివారం ఒక గంట చదువు చెబుతూ వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు తాము చదువుకుంటూ సామాజిక సేవలో పాల్గొని ప్రాథమిక పాఠశాలలో వెనుకబడిన పిల్లలకు వేదిక్ మ్యాథ్స్, నైతిక విలువలను పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో సీఎంవో బాలుయాదవ్, శ్రీకాంత్, అధికారులు రాఘవేంద్రరెడ్డి, నిరంజన్‌గౌడ్, స్వరూప, నాగరాజు, ఖాదర్‌వలీ, బాలరాజు, వీణ, వలంటీర్స్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలు

పాలమూరు, నవంబర్ 17 : జిల్లా కేంద్రంలోని ఆర్‌వీఎం సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో రవీందర్ హాజరై మాట్లాడారు. ఇలాంటి ప్రకృతిపై అవగాహన, ప్రకృతిని రక్షించే లక్షణాలను పెంపొందించే ఉపన్యాస పోటీలను నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు, ఆట, పాట పోటీల్లో నైపుణ్యాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం పోటీల్లో మొదటి బహుమతి గెలిపొందిన అంకితకు రూ.3వేలు, రెండో బహుమతి సాహితీ రూ.2వేలు, మూడో బహుమతి ఐశ్వర్య రూ.వేయి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెన్నప్ప, రాష్ట్ర అధ్యక్షుడు రతాండ్‌పా నిరెడ్డి, కృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, హిరాలాల్, శివరాజ్, వెంకటస్వామి, వెంకటయ్య, కృష్ణయ్య, శ్రీలేఖ,రమాదేవి, సుధాకర్, జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో పద్దులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

PLOT FOR SALE

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

LAND FOR SALE

★ Clear Title Dry Agricultural Land Two Acres for Sale: Pothepally Village, Veldanda Mandal, Kalwakurthy Division, Nagarkurnool District. Single Payment Transaction. No Brokers, Serious Buyers with available funds may send their offer on Whatsapp. Documents will be shown to short-listed Buyer. Contact: 8712202596.
NT-95601

KIDNY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794